# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 236 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 18 నవంబర్ 2025




దొంగలు దొరికిపోతారనే భయంతోనే

## సతీష్ కుమార్‌ను అంతమొందించారు

- టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి
- ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ
- వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు

**తిరుమల**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు - మిగతా3లో

- 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది
- మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ.
- గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు
- గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు
- ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు
- కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు





## దగ్గరగా.. దూరంగా

### బీజేపీ పెద్దలకు దగ్గరవుతున్న చంద్రబాబు
### కేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు

**విజయవాడ**

ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది. దానికి కారణం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి.. మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు. గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు. కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు. అయితే ఈ కేంద్ర పెద్దలతో నమ్మదగని మిత్రుడు అనిపించుకున్నారో.. - మిగతా3లో



## ఢిల్లీలో అలా చేయడం కుదరదు

- కాలుష్య నియంత్రణకోసం నిర్మాణం రంగాన్ని పూర్తిగా నిలిపివేయడం సరైన చర్యకాదు
- ఢిల్లీతో పాటు ఆ నగర పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు, ఇతర కట్టడాలపై విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది
- పర్యావరణ పరిరక్షణ అనేది అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలి
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్



### భారీ విధ్వంసానికి కుట్ర!

- ఢిల్లీ కారు బాంబు కేసు దర్యాప్తులో కీలక విషయాలు..!
- కశ్మీరీ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడి
- ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషణ జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది.

## 19న రైతు ఖాతాల్లో డబ్బు

- వైయస్సార్ జిల్లా బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేయనున్న సీఎం చంద్రబాబు
- ఒక్కో రైతు ఖాతాలో రూ. 7 వేలు జమ
- అన్నదాతా సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల
- అర్హులైన రైతులందరికీ ఇవ్వాలని అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**టెక్కలి**

అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గం లోని నిమ్మాడ క్యాంప్ కార్యాల యం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారుల కు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి - మిగతా3లో



## ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేయాలి



- అమరావతి రైతుల ఐకాస
- గత ప్రభుత్వంలో చేసిన మూడు రాజధానుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది
- ఆ కేసును త్వరగా ఉపసంహరించుకోవాలి
- అలాగే రాజధానిలో ఆర్-5 జోన్ కేసును కూడా ఉపసంహరించుకోవాలి
- రైతులకు ఇవ్వాల్సిన వార్షిక కౌలు కొంతమందికి జమ కాలేదు.

**అమరావతి**

ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేసేలా చూడాలని అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని బిల్లును ప్రవేశపెట్టేలా కృషి చేయాలని చెప్పింది. సోమవారం అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. రాజధాని ప్రాంతంలోని రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రైతుల ఐకాస సభ్యులు కోరారు. గత ప్రభుత్వంలో చేసిన మూడు రాజధానుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ కేసును త్వరగా ఉపసంహరించుకోవాలి. అలాగే రాజధానిలో ఆర్-5 జోన్ కేసును కూడా ఉపసంహరించుకోవాలి. రాజధాని గ్రామాల్లోని - మిగతా3లో

## ఆ ఆపరేషన్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే

- పాక్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఆర్మీ చీఫ్
- దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉంది
- ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే
- పాక్ అవకాశం ఇస్తే.. పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము'



# ఇండియా కూటమి సారథిగా అఖిలేష్ యాదవ్!?



ప్రతిపక్ష ఇండియా కూటమికి వరుస ఎన్నికల్లో ఓటములతో ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఈ తరుణంలో నాయకత్వ మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిందేననే ప్రత్యక్షంగా.. పరోక్షంగా పలువురు అంటున్నారు. ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేష్ యాదవ్ ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. 2023 జులై 17వ తేదీన బెంగళూరులో జరిగిన సమావేశంలో 26 పార్టీలు ఇండియ కూటమి ఏర్పాటు ప్రకటన చేశాయి. అప్పటి నుంచి కాంగ్రెస్ సారథ్యంలోనే ఈ కూటమి ముందుకు నడుస్తోంది. అయితే.. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలవడంతో.. నాయకత్వ మార్పు గురించి చర్చలు మొదలయ్యాయి. సమాజ్‌వాది పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే తాజాగా.. ఆ పార్టీ అధినేత, కన్నౌజ్ ఎంపీ అయిన అఖిలేశ్ యాదవ్ ప్రతిపక్ష కూటమిని నడిపించాలని కోరారు. అంతేకాదు దేశ రాజకీయాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యం కలిగిన సమాజ్‌వాదికి.. యూపీలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సామర్థ్యం ఉందని కూడా వ్యాఖ్యానించారు.

గత సంవత్సరం జరిగిన లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో 37 స్థానాలు గెలుచుకున్న సమాజ్‌వాది పార్టీ.. లోక్‌సభలో కాంగ్రెస్ తర్వాత రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉంది. బిహార్ ఫలితంపై లక్నో సెంట్రల్ ఎమ్మెల్యే రవీదాస్ మాట్లాడుతూ.. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగి ఉంటే ఇండియా కూటమే ప్రభుత్వం ఏర్పాటు చేసేదన్నారు. “ఈవీఎంల పని తీరును మా అధినేత అఖిలేష్ యాదవ్ మొదటి నుంచి ప్రశ్నిస్తూనే ఉన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరగాలని.. ఆ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతున్నారు కూడా. ఇందుకోసమైనా ఇండియా కూటమికి సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ నాయకత్వం వహించాలి. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ స్వయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సామర్థ్యం కలిగి ఉందనే విషయం గుర్తించాలి” అని అన్నారు.

గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లో 99 స్థానాలు గెలుచుకున్న ప్రధాన ప్రతిపక్షం.. ఆ తర్వాత జరిగిన వరుస రాష్ట్ర ఎన్నికల్లో ఘోరమైన ఫలితాల్ని ఇస్తోంది. గత ఏడాది కాలంలో.. ఎనిమిది అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఆరింటిలోబీజేపీ, దాని మిత్రపక్షాలు విజయం సాధించాయి, అందులో హర్యానా, మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఇండియా కూటమిలో నాయకత్వ చర్చ కొత్తదేం కాదు. ఎన్నికల్లో ప్లాఫ్ షో ప్రదర్శించినప్పుడల్లా ఇది చర్చకు వస్తూనే ఉంది. గతంలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి ఆ పగ్గాలు అప్పగించాలనే డిమాండ్ బలంగా వినిపించింది. ఇండియా కూటమికి స్పష్టమైన నాయకత్వం లేదు. కాంగ్రెస్ ఆ బాధ్యతల్లో విఫలమవుతూ వస్తోంది. కాబట్టి.. స్పష్టమైన ఎన్నిక జరగాలి అని టీఎంసీ నేత కల్యాణ్ బెనర్జీ గతంలో అన్నారు. కాంగ్రెస్‌పై తాము విశ్వాసం ఉంచామని.. కానీ ఈ విషయంలో ఆ పార్టీ ఘోరంగా విఫలమవుతోందంటూ మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల ఫలితాలపై ఆయన పై వ్యాఖ్య చేశారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే..

ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా ఇండియా కూటమి నాయకత్వం మార్పు అవసరమని గతంలో సూచించారు. మమతా బెనర్జీకి ఆ బాధ్యతలు అప్పగించాలని కోరారు. ప్రతిపక్ష హోదాలో కాంగ్రెస్సే ఉంటుంది. అందులో ఎలాంటి తేడా ఉండబోదు కదా. అలాంటప్పుడు ఆమెకు(మమతా బెనర్జీని ఉద్దేశించి) ఇండియా కూటమికి నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలి అని లాలూ అప్పట్లో అన్నారు.

# భారీ విధ్వంసానికి కుట్ర!



ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడుపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. కశ్మీరీ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడించాడు. అంతేకాకుండా డాక్టర్ ఆదిల్ రాథర్, డాక్టర్ ముజఫర్ గనైతో సహా ఇతర నిందితుల విచారణ ఆధారంగా శ్రీనగర్ పోలీసులు పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ డానిష్‌ను అరెస్ట్ చేశారు. డాక్టర్ ఉమర్ పేలుడు పదార్థాలు ఉన్న వాహనాన్ని ఢిల్లీలోని రద్దీగా ఉండే ప్రదేశంలో, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో వదిలిపెట్టి వెళ్లాలని కుట్ర పన్నినట్లుగా అధికారులు తెలిపారు. ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషన జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది.

డానిష్ విచారణ ఆధారంగా 2021లో టర్కీకి వెళ్లిన డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీ వైట్‌కాలర్ టెర్రరిస్ట్ మాడ్యూల్ సభ్యుడు డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీతో కలిసి డాక్టర్ ఉమర్ తీవ్రవాదం వైపు వెళ్లాడని.. అక్కడ జైష్ ఏ మహ్మద్ భూగర్భ గ్రౌండ్ కార్యకర్తను కలిశాడు. ఈ అనుమానితుల ప్రొఫైల్ 20 సంవత్సరాల కిందట నియమించబడిన ఉగ్రవాదుల ప్రొఫైల్ నుంచి భిన్నంగా ఉంటుంది. 2000 సంవత్సరాల ప్రారంభం నుంచి 2020 వరకు ఉగ్రవాద సంస్థలు ఇప్పటికే ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్న యువతపై దృష్టి సారించాయి. జైళ్లలో పెద్ద సంఖ్యలో యువత పెద్ద సంఖ్యలో యువత తీవ్రవాదానికి గురయ్యారు. ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు దాడిలో డాక్టర్ ఒమర్ నబీ 30 నుంచి 40 కిలోగ్రాముల పేలుడు పదార్థాలను ఉపయోగించారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో పేలుడులో అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు నిర్ధారించారు. పేలుడును మరింత శక్తివంతం చేయడానికి అమ్మోనియం నైట్రేట్‌తో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించారని అనుమానిస్తున్నారు. అమ్మోనియం నైట్రేట్‌తో ఏ రసాయనాలను ఉపయోగించారో తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది. కారు వెనుక భాగంలో పేలుడు పదార్థాలు నిల్వ చేసినట్లు అనుమానిస్తున్నారు. డాక్టర్ ఒమర్ నబీ కారు హుడ్‌కు డిటోనేటర్‌ను అమర్చి, కారు వెనుక భాగంలో నిల్వ చేసిన పేలుడు పదార్థాలను పేల్చడానికి దాన్ని ఉపయోగించారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

రెండు రోజుల కిందట పార్కింగ్ స్థలంలో 3.29 గంటల పాటు ఉమర్ బస చేసిన సమయంలో పేలుడు పదార్థాలను తయారు చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఒంటరిగా పేలుడు పదార్థాలను తయారు చేశాడా? మరెవరైనా సహాయం అందించారా? అన్న విషయం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందు కోసం దర్యాప్తు సంస్థలు మొత్తం ప్రాంతం నుంచి డంప్ డేటాను సేకరించాయి. దర్యాప్తు సంస్థలు సంఘటన స్థలం నుంచి 40కిపైగా నమూనాలను సేకరించాయి. డిటోనేటర్ హుడ్ కింద ఉన్న బ్యాటరీకి అనుసంధానించినట్లుగా అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి పలు సన్నని వైర్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, హర్యానాలోని దాదాపు 5వేల సీసీటీవీ కెమెరాల సహాయంతో దర్యాప్తులు పేలుడు తర్వాత దాదాపు 500 నుంచి 600 మీటర్ల వ్యాసార్థంలో ఐ-20 కారు ముక్కలను స్వాధీనం చేసుకున్నాయి. ఏ రకమైన పేలుడు పదార్థం కారును చిన్న ముక్కలుగా విరిచిందో తెలుసుకోవడానికి వారి ఫోరెన్సిక్ దర్యాప్తు జరుగుతోంది. ఢిల్లీ, హర్యానా, జమ్మూ కశ్మీర్, యూపీలోని వివిధ ప్రాంతాలలో దర్యాప్తు బృందాలు నిరంతరం దాడులు జరుపుతున్నాయి. ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడులో మరణించిన ఆటో డ్రైవర్ బిలాల్ అహ్మద్ పోస్టుమార్టం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని గందర్బాల్‌లో నివసించే బిలాల్ కుటుంబం ఎస్ఎస్‌పీ ద్వారా ఢిల్లీ పోలసులను సంప్రదించి.. ఆదివారం ఢిల్లీకి వస్తామని చెప్పింది. అయితే, సమాచారం ఇచ్చినా కుటుంబం ఇంకా ఢిల్లీకి రాలేదని పోలీసులు వర్గాలు చెబుతున్నాయి. దాంతో బిలాల్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదని తెలిపాయి. ఈ-రిక్షా డ్రైవర్ అయిన బిలాల్ వస్తువులను వదిలి ఎర్రకోటకు తిరిగి వస్తుండగా పేలుడులో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. అదే సమయంలో ఆత్మాహుతి బాంబర్ దాడి చేసిన డాక్టర్ ఒమర్ నబీ మృతదేహంలోని పలు ముక్కలు మార్చురీకి తరలించారు. మృతదేహాన్ని డీఎన్ఏ ద్వారా గుర్తించారు. కానీ ఇంకా ఎవరూ ఇంకా మృతదేహాన్ని తీసుకువెళ్లేందుకు ముందుకు రాలేదు. అయితే, భద్రతా బలగాలు అతని కుటుంబాన్ని ప్రశ్నిస్తున్నాయి. సంఘటన జరిగిన ప్రదేశం నుంచి 150 మీటర్ల దూరంలో ఉన్న గౌరీ శంకర్ ఆలయం సమీపంలోని టాయిలెట్ పైకప్పుపై మనిషి చెయ్యి దొరికింది. ఇది బాంబర్ ఉమర్‌దిగా భావిస్తున్నారు. ఆ చేయిని కూడా కూడా శరీర భాగాలతో పాటు మార్చురీలో ఉంచారు.

# శబరిమలలో భారీ వర్షాలు.. అయ్యప్ప భక్తులకు అలర్ట్!

**తిరువనంతపురం:** శబరిమలలో ఇవాళ, రేపు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొట్టాయం, ఇడుక్కి, అలప్పుజా, పతనం తిట్ట, కొల్లాం, తిరువనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ శబరిమల యాత్ర ప్రాంతంతో సహా మొత్తం ఆరు ఇతర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావమే ఈ భారీ వర్షాలకి కారణం అని వాతావరణ శాఖ తెలిపింది. అందువల్ల ఈ రోజు, రేపు శబరిమల సన్నిధానం, పంప, నీలక్కల్ తదితర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆయా ప్రాంతల్లో తప్పనిసరిగా..

సన్నిధానం, పంబా, నీలక్కల్‌లలో ఇవాళ, రేపు 7 సెం.మీ నుంచి 11 సెం.మీ వరకు వర్షం పడే అవకాశం ఉంది

అలర్ట్ జారీ చేయబడిన జిల్లాల్లో 24 గంటల్లో 64.5 మిమీ నుంచి 115.5 మిమీ వరకు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.



అయ్యప్ప భక్తులకు భద్రతా సూచనలు

భారీ వర్ష హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ యాత్రికులకు ప్రత్యేక హెచ్చరిక సూచనలు జారీ చేసింది. కొండచరియలు విరిగిపడటం, బురదజల్లులు, పర్వత వరదలకు గురయ్యే ప్రాంతాలలో నివసించేవారు, అలాగే నదుల వెంబడి, ఆనకట్టల దిగువన నివసించేవారు అధికారుల సూచనల మేరకు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విపత్తు నిర్వహణ అథారిటీ సూచించింది.

**ప్రయాణ ప్యాకేజీలు టూర్లు**

విపత్తు సంభవించే ప్రాంతాల్లో నివసించేవారు పగటిపూట సమీపంలోని సహాయ శిబిరాలకు తరలి వెళ్లాలి. వాటి సమాచారం కోసం ప్రజలు స్థానిక స్వపరిపాలన, రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చు.

బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున, భద్రత లేని ఇళ్లు లేదా బలహీనమైన పైకప్పులు ఉన్న ఇళ్లలో నివసించేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

వర్షపు రోజుల్లో అనవసరమైన ప్రయాణాలు, పర్వతారోహణను నివారించాలి.

శబరిమల దర్శనానికి వచ్చే భక్తులు వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. అలాగే భద్రతాధికారుల సూచనల మేరకు ప్రయాణాన్ని కొనసాగించాల్సి ఉందని స్పష్టం చేసింది కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ.

## ఢిల్లీలో అలా చేయడం కుదరదు



ఢిల్లీ గాలి నాణ్యత కోసం కేంద్రం తీసుకున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కాలుష్య నియంత్రణకోసం నిర్మాణం రంగాన్ని పూర్తిగా నిలిపివేయడం సరైన చర్యకాదని తెలిపింది. ఢిల్లీతో పాటు ఆ నగర పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు, ఇతర కట్టడాలపై విధించిన నిషేదాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది తాము పర్యావరణ నిపుణులు కామని, అయితే పర్యావరణ పరిరక్షణ అనేది అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. గాలి కాలుష్యాన్ని అడ్డుకోవడానికి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. నిర్మాణ రంగంపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని దానిని పూర్తిగా నియంత్రిస్తే అది వారి కుటుంబాలపై ప్రభావం చూపిస్తుందని అది తీవ్రమైన సామాజిక ఆర్థిక పరిస్థితికి దారితీస్తుందని తెలిపారు. పర్యావరణ రక్షించడానికి నవంబర్ 19లోగా ఒక ప్రణాళికతో ముందుకు రావాలని జస్టిస్ బీఆర్ గవాయ్ కేంద్రానికి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత కేంద్రానిదేనని స్థానిక ప్రభుత్వానిది కాదని తెలిపారు. అదే విధంగా కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, గాలి నిర్వహణ కమిషన్ ఢిల్లీలోని ప్రస్తుత వాయు కాలుష్య పరిస్థితులను వివరించాలని ఆదేశించారు. దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించడంతో ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు చేపట్టడం, కూల్చివేయడాన్ని నిషేదిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు దానిని తిరస్కరించింది.

## ఆ ఆపరేషన్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే



దాయాది పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ ఏడాది మేలో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమేనని అన్నారు. దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉపేంద్ర ద్వివేది ఈ సందర్భంగా మాట్లాడారు. ‘ఆపరేషన్ సిందూర్ 88 గంటల్లో ముగిసిన ట్రైలర్ మాత్రమే. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులకైనా మేం సిద్ధంగా ఉన్నాం. పాక్ అవకాశం ఇస్తే.. పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము’ అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల శ్రేయస్సు, పురోగతిపై దృష్టి పెడుతుందని జనరల్ ద్వివేది తెలిపారు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే.. దీటుగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే దేశాలతో చర్చలు ఉండవని తేల్చి చెప్పారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని దాయాది పాక్‌కు జనరల్ ఉపేంద్ర ద్వివేది గట్టిగా హెచ్చరించారు.

## బిహార్‌లో విజయంతో

## ఆ రాష్ట్రంలో క్యాబినెట్‌పై బీజేపీ ఫోకస్.!

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బిహార్‌లో విజయం సాధించాక.. మధ్యప్రదేశ్‌లో రాజకీయం వేడెక్కుతోంది. డాక్టర్ మోహన్ యాదవ్ ప్రభుత్వంలో త్వరలోనే అక్కడ ప్రధాన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ దిశగా బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. గతంలో మంత్రి పదవులు నిర్వహించిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లో మరలా స్థానం కల్పించాలనే ప్రచారం జోరందుకుంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మోహన్ యాదవ్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి కానున్న తరుణంలో మంత్రిమండలిలో కొత్త ముఖాలకు చోటు కల్పించే దిశగా ప్రభుత్వం దృష్టి సారిస్తున్నట్టు తెలుస్తోంది. మధ్యప్రదేశ్‌లో 31 మంది సభ్యుల మంత్రివర్గంలో ప్రస్తుతం 4 పదవులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ ఊహాగానాలకు ఆజ్యం పోసినట్లైంది. ఆ తర్వాత జరిగే మంత్రివర్గ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రాంతీయ సమతుల్యతను పరిష్కరించడంతో పాటు 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందడుగు పడే అవకాశముంది. కేవలం మంత్రులకే కాకుండా.. ఎమ్మెల్యేలనూ తమ నియోజకవర్గాలకు సంబంధించిన నాలుగేళ్ల అభివృద్ధికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని ప్రభుత్వం కోరింది. ఎమ్మెల్యేల నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో వారి భాగస్వామ్యం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోనున్నారు. సదరు నివేదికలను ముఖ్యమంత్రికి సమర్పించనున్నారు. ఈ సమీక్షంతా అక్కడి క్యాబినెట్ సర్దుబాటుకోసమేనన్న సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఓ మీడియా సంస్థ సీఎంను ప్రశ్నించగా.. ‘మాది అఖిల భారత పార్టీ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా నాయకత్వంలో మేం పనిచేస్తున్నాం. రాష్ట్రంలో రెండేళ్ల పాలన తర్వాత సమీక్ష సహజం. పార్టీ ఏది నిర్ణయించినా.. మేం దానికి కట్టుబడి ఉంటాం. ఇలాంటి అవకాశాలు జీవితంలో చాలా అరుదుగా వస్తుంటాయి. ఎలాంటి బాధ్యతలు అప్పగించినా మనం వాటిని సక్రమంగా నిర్వర్తించాలి.’ అని సమాధానిచ్చారు. సీఎం ఈ రకంగా స్పందించడంతో.. భోపాల్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. అయితే.. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోనూ ‘గుజరాత్ ఫార్ములా’ను అమలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇదే నిజమైతే అనేక మంది సీనియర్ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు లభిస్తుంది. ఇప్పటికే ఉన్న కొందరు మంత్రుల శాఖలూ మారవచ్చు. అంతేకాకుండా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడి నియామకం కూడా ఇందులో కీలక భూమిక పోషించనుంది. ఏది ఏమైనా ఇలాంటి వాటన్నిటికీ స్పష్టమైన సమాధానం వచ్చాకే మోహన్ యాదవ్ హయాంలో మంత్రివర్గ తుది ముఖచిత్రం బయటపడనుంది. ప్రస్తుత మంత్రివర్గం ఏర్పడిన సమయంలో నాడు బీజేపీ.. లోక్‌సభ ఎన్నికలపై ప్రాథమికంగా దృష్టి సారించింది. సీఎంతో సహా 12 మంది మంత్రులు ఓబీసీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్లాతో పాటు 9 మంది మంత్రులు అగ్రవర్ణ కులాలకు చెందినవారు. మరో ఐదుగురు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారున్నారు. దీంతో ఇది ఉద్దేశ పూర్వకంగా కుల ప్రాతిపదికన మంత్రివర్గంలో చోటుకల్పించారనే చర్చలకు దారితీసింది. బిహార్‌లో ఎన్నికలు ముగియడంతో మధ్యప్రదేశ్‌లో 2028లో జరగబోయే ఎన్నికలు కీలక కానున్న తరుణంలో ఈ కుల సమీకరణలు సర్దుబాటయ్యే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# బిర్సా ముండా 151 జయంతి సందర్భంగా విశాఖపట్నంలో జాతీయస్థాయి ఆదివాసి గిరిజనుల సదస్సు

విశాఖపట్నం, (శుభోదయం న్యూస్):

బిర్సా ముండా 151 జయంతి సందర్భంగా విశాఖపట్నంలో రెండు రోజులు జాతీయస్థాయి ఆదివాసి గిరిజనుల సదస్సు జరిగింది..ఈ సదస్సులో ఆదివాసి హక్కులు ఫిఫ్త్ షెడ్యూల్ హక్కులు మరియు 1 ఆఫ్ 70 చట్టంలోన హక్కులను కాపాడుకోవాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లకే రాజారావు ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన జాతీయ సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. జాతీయ కమిటీ చైర్మన్ గా చందా లింగయ్య దొర (మాజీ ఎమ్మెల్యే)ని, జాతీయ కన్వీనర్ గా లకే రాజారావుని (మాజీ ఎమ్మెల్యే), జాతీయ కో-కన్వీనర్ గా కురుపం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జయ రావుని, సభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..ఈ కమిటీ ఫిఫ్త్ షెడ్డులోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించి జాతీయస్థాయి




సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఆదివాసి హక్కుల కోసం పోరాడాలని తీర్మానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ జే.పూర్ణచంద్ర మాజీ డీజీపీ,ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బక్క పరంజ్యోతి,



ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ, ఏఐబిఎస్పి రాష్ట్ర మహిళ చైర్మన్ విమేశ్వర్, ఏఐబిఎస్పి రాష్ట్ర కన్వీనర్ లక్ష్మీ, మరియు ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజా సంఘ నాయకులు ఆదివాసి హక్కుల కోసం సంఘీభావం తెలియజేయడం జరిగింది.

## దగ్గరగా.. దూరంగా

-మొదటిపేజీ తరువాయి

అదే పెద్దలతో శభాష్ అంటూ చప్పట్లు కొట్టించుకుంటు న్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో అయితే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీ సీఎం మాట్లాడుతున్నంతసేపు తన చప్పట్లతో ప్రోత్సాహం అందిస్తూ వచ్చారు. అలాగని ఆయన ఏదో ఒక డమ్మీ కేంద్రమంత్రి కాదు. అక్షరాల ప్రధాని నరేంద్ర మోడీ కోర్ టీం లో ఉన్న నేత. 2018లో ఎన్డీఏ నుంచి దూరమయ్యారు చంద్రబాబు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై పనిచేసిన ఆయన.. ఉన్నఫలంగా కేంద్ర ప్రభుత్వానికి దూరమయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు. ఆ సమయంలో కేంద్ర పెద్దలతో ఢీ కొట్టినంత పని చేశారు. అప్పుడే ఏపీలో చంద్రబాబు పని పట్టాలని కేంద్ర పెద్దలు నిర్ణయించుకున్నారు. కేంద్రానికి చెందిన ప్రత్యేక టీం ఏపీలో పనిచేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం వెనుక బిజెపి వ్యూహాలు ఉన్నట్లు అప్పట్లో టిడిపి అనుమానించింది. అయితే 2019 నుంచి 2024 మధ్య ప్రతి పరిణామాన్ని గుణపాఠంగా మార్చుకుంది టిడిపి. తన తప్పు తెలుసుకున్న చంద్రబాబు కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇప్పటికీ కేంద్ర పెద్దలు చంద్రబాబును నమ్మడం లేదన్న ప్రచారానికి చెక్ చెబుతూ.. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు అభినందనలతో ముంచెత్తడం విశేషం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో.. సిఐఐ నేతృత్వంలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరిగింది. దాదాపు 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. అయితే కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది అని ఈ పెట్టుబడుల సదస్సుతో తేలిపోయింది. గత కొద్ది రోజులుగా ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయి. భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఏర్పాటు అవుతున్నాయి. తద్వారా ఏపీకి తమ సాయం ఉంటుందని కేంద్రం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. 2014 నుంచి 2024 వరకు ఏపీ విషయంలో కేంద్రం నుంచి అసంపూర్ణ సహకారం అందేది. కానీ గడిచిన 17 నెలల కాలంలో కేంద్రం వైఖరి చూస్తుంటే ఏపీ పట్ల పూర్తి ఉదారస్వభావం చూపుతున్నట్లు అర్థమవుతోంది. స్వయంగా ప్రధానికి అత్యంత సన్నిహితుడు అయిన పీయూష్ గోయల్ ఏపీ సీఎం చంద్రబాబు పట్ల చూపుతున్న గౌరవం చూస్తుంటే మాత్రం.. బిజెపి పెద్దలకు అత్యంత ఇష్టమైన నాయకుడిగా చంద్రబాబు అవతరించారని అనడంలో ఎటువంటి అతిశయక్తి లేదు.

## గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే.

**తల్లిదండ్రుల జ్ఞాపకార్థంచేయూత అనాధాశ్రమానికి.రూ .6 లక్షల విలువగల వాహన వితరణ చేసిన ఎమ్మెల్యే.**

**వనపర్తి :** ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన అన్నదాశ్రమ నిర్వాహకులు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మ జ్ఞాపకార్థం రూ 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారు.చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారుమానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.

# భక్తులతో పోటెత్తిన కపర్దీశ్వర కోన మౌలిక వసతులు ఏర్పాటు చేయండి శివ భక్తులు ఆవేదన

సిద్ధవటం(శుభోదయం న్యూస్):

కపర్దీశ్వర కోనకు భక్తుల రద్దీ పెరగడంతో శివపార్వతుల దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండడంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని కపర్దీశ్వర కోనకు కార్తీక మాసోత్సవాల సందర్భంగా సోమవారం భక్తుల రద్దీ పెరగడంతో క్యూలైన్లో శివపార్వతుల దర్శనానికి వేచి ఉన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు , శీతల పానీయాలు పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ కార్తిక నాలుగవ సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు చేశామని వచ్చిన భక్తులకు కడప నారాయణరెడ్డి కుటుంబీకులు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారని తెలిపారు మహిళా భక్తులు మాట్లాడుతూ కపర్దీశ్వర స్వామి కోనలో మహిళలకు, సంబంధించిన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆలయ కమిటీ సభ్యులు మహిళలకు సంబంధించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు అలాగే కడప చెన్నై జాతీయ రహదారి ప్రక్కన వెలసిన నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో



చివరి సోమవారం రోజున భక్తులు దర్శనానికి బారులు తీరారు. ఆలయ నిర్వాహకులు సోమాబాబు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. నిత్య పూజ ఆలయ ఆవరణంలో భక్తులతో ఆలయం కిటకిటలాడింది భారీగా మహిళా భక్తులు నిత్య పూజ స్వామి ఆలయానికి చేరి గుండాలలో చల్లనీటితో స్నానం చేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ సిబ్బంది చంద్ర, సిద్ధవటం గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, శివ భక్తులు పాల్గొన్నారు

# ఇమామ్ మౌజన్ల గౌరవేతనం చెల్లించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన తనకల్లు మండల ఇమాం మౌజన్లు

తనకల్లు మండల, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):

ఇమామ్ మౌజాన్లకు గౌరవ వేతనం విడుదల చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నగారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.గత వైసీపీ ప్రభుత్వం లో ఎన్నడు కూడా ఇమాం మౌజన్ గౌరవ వేతనాలు విడుదల చేయలేదని,కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొన్న జరిగిన భారత రత్నా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి వేడుకలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చిన 24 గంటలలోపే బకాయి ఉన్న గౌరవవేతనలు 90 కోట్ల రూపాయలు విడుదల చేయడంతో ప్రభుత్వానికి మరియు కదిరి ఎమ్మెల్యే గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం ఇమామ్ మౌజాన్లు మరియు



మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఇమామ్ మౌజాన్ అధ్యక్షులు దుగునేపల్లి అలీ, ఎంపీటీసీ మబ్బాషా తెలుగుయువత షేక్ మహబూబ్, మైనారిటీ నాయకులు జియావుల్లా, రెడ్డిబాషా మస్తాన్ వలి నౌషాద్ మౌలానా పక్కిర్సబ్, ఇమామ్ సాబ్ హాజరాత్ జాబివుల్లా రౌఫ్ ఖాసీం కాలేషా లాలు సాబ్, షఫీ, రెడ్డి బాషా బాబ్జాన్, నూరుల్లా మరియు మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శాంతిభద్రతులపై ప్రజలతో అవగాహన కార్యక్రమం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి.బెళగల్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ సర్కిల్ సి బి నగర్ పోలీస్ స్టేషన్ వేణుగోపాల రాజు ప్రజలతో మమేకమై రోడ్ యాక్సిడెంట్, సైబర్ క్రైమ్, లోన్ ఆప్స్ ,రౌడీ ఆక్సిడెంట్, మహిళల భద్రత, ల్యాండ్ డిస్పోచ్ అంశాలను వివరిస్తూ మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదు, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనాలు నడపాలి అతివేగంతో ప్రయాణం చేయరాదు త్రిబుల్ రైడింగ్ చేయరాదు గ్రామంలో ప్రజలు నేరాలకు పాల్పడకుండా శాంతియుతంగా నడుచుకోవాలి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి సైబర్ నేరాలకు పాల్పడకుండా ఈమధ్య వివిధ రకములైన లోన్ ఆప్స్ గురించి మొబైల్స్ లో వస్తుంటాయి వాటిపై జాగ్రత్త



వహించి మోసానికి గురికాకుండా ఉండాలని అలాగే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా మహిళలను గౌరవించాలి వారి భద్రతకు పాటుపడాలి గ్రామాలలో ఎవరైనా శాంతి భద్రతలకు విగాతము కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సి.బెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వేణుగోపాల రాజు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న పెండ్యాల రమాదేవి

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు ఎస్టీ కమిషన్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి పాల్గొన్నారు. కళాక్షేత్రనికి చేరుకున్న పెండ్యాల రమాదేవి కి నిర్వాహకులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి కి, ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మికి పెండ్యాల రమాదేవి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూ, వారి సంక్షేమానికి కృషి చేయాలని నూతనంగా



బాధ్యతలు చేపట్టిన ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి ను



సభ్యులు కాకి లక్ష్మి ను రమాదేవి కోరారు

## సీతారామపురం శివాలయంలో ప్రదోషకాల అభిషేకం

కృష్ణాజిల్లా - స్టాఫ్ రిపోర్టర్ లంక ఈశ్వర్ కుమార్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలోని శ్రీ గౌరీ సమేత కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో త్రయోదశి తిథి సందర్భంగా ప్రదోషకాల ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రస్తుతమున్న నందీశ్వరునికి అభిషేకం జరిపి, అనంతరం నందీశ్వరుడు ఈశ్వరునికి ఏకకాల హారతి ఇస్తూ పూజా కార్యక్రమాన్ని అర్చక స్వామి రామేశ్వరపు శివ విశ్వేశ్వర శర్మ సంప్రదాయబద్ధంగా పూర్తిచేశారు.గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చైర్మన్, ధర్మకర్త వజ్జా శ్రీమతి అనురాధ, సీతారామపురం గ్రామ సర్పంచ్ శ్రీమతి లింగంనేని సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ టి ఎస్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు స్వయం ఆన్లైన్ కోర్సు ల సర్టిఫికెట్ల బహుకరణ

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, రిపోర్టర్ కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం స్థానిక ఛత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్ ప్రసాద్ బాబు, అధ్యక్షతన స్వయం లో నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హన్స్డ్ లెర్నింగ్ ద్వారా నిర్వహించే ఆన్లైన్ కోర్సులను పూర్తి చేసి సర్టిఫికెట్లను పొందిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించడం జరిగింది. ఆర్గనైజేషనల్ బిహేవియర్ అనే కోర్సు నందు ఎనిమిది మంది కామర్స్ విద్యార్థులు, ప్రిన్సిపల్స్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశం నందు ఒక బి ఎ విద్యార్థిని, ఇంట్రడక్షన్ టు సెల్ బయాలజీ అనే అంశంపై బిఎస్సీ విద్యార్థిని స్వయం నందు కోర్సులకు రిజిస్టర్ అయ్యి ఆన్లైన్లో వారు నిర్వహించిన ఎస్సైన్మెంట్లు పూర్తిచేసి, కోర్సు పూర్తి చేసిన తర్వాత స్వయం వారు ఆన్లైన్లో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో యూనివర్సిటీ వారు ఆదేశాల మేరకు నిర్వహించే అనేక పరీక్షలతో పాటు స్వయం వారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన క్లాసులకు అటెండ్ అయ్యి వారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన అసైన్మెంట్లు లో ఉత్తీర్ణులై కోర్సు పూర్తి చేసిన తర్వాత నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆ విద్యార్థులకు సభాముఖంగా అభినందనలు తెలియజేస్తున్నానని, విద్యార్థులు దృష్టిపెడితే సాధించనిదంటూ ఏదీ ఉండదని దానికి నిదర్శనం మన కళాశాల విద్యార్థులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్. ప్రిన్సిపల్ అర్థశాస్త్ర అధ్యాపకులు బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా ఆన్లైన్ క్లాసులకు అటెండ్ అయ్యి ఆన్లైన్ లోనే కోర్సులు పూర్తిచేసి ఆన్లైన్ పరీక్షకు హాజరు అయ్యి మంచి మార్కులతో సర్టిఫికెట్లను పొందడం ఆనందం గా ఉందని విద్యార్థులకు ఇది మంచి అనుభవం కల్పించిందని, మిగిలిన విద్యార్థులకు, తరువాతి సంవత్సరాల విద్యార్థులకు కూడా ఇది చైతన్యం కలిగిస్తుందని అన్నారు. స్వయం కోఆర్డినేటర్, కామర్స్ విభాగపు అధిపతి డా. కే. ఉత్తర సాగర్ మాట్లాడుతూ మన కళాశాల నుంచి పదిమంది విద్యార్థులు స్వయం ద్వారా నిర్వహించిన ఆన్లైన్ కోర్సులలో పాల్గొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లను కైవసం చేసుకోవడం జరిగిందని, విద్యార్థులు వారి పూర్తి వివరములతో కూడిన ప్రొఫైల్ లో కూడా దీనిని చూపించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా.ఎమ్. మధు, గణిత అధ్యాపకులు డా.సిహెచ్. భదరీ నారాయణ, ఆంగ్ల అధ్యాపకులు డా. జి. శ్రీనివాసరావు,ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 19న రైతు ఖాతాల్లో డబ్బు

-మొదటిపేజీ తరువాయి

రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నా మని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వ డం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంపీసీఏలో ఇన్ యాక్టివ్ గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. ఆర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904, లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్ఫోన్లకు ఒక రోజు ముందే ‘ సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి” అని తెలిపారు. తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన పిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్ల్యాండ్లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

## దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్ను అంతమొందించారు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ కుట్రలకు, దోపిడీకి పాల్పడటం భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. టీటీడీ పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆవేదనకు గురిచేసిందన్నారు. 2023 ఏప్రిల్ 29న నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారని, అయితే ఇంత భారీ దోపిడీకి సాధారణ సెక్షన్లు నమోదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దోపిడీ ముఠా పనిలా ఈ వ్యవహారం నడిచిందన్నారు. ఈ కేసు దర్యాప్తు తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని పార్థసారథి అన్నారు. కేసు పెట్టిన నెల రోజుల్లోపే, అంటే మే 31న ఛార్జ్షీట్ దాఖలు చేయడం, ఆ మరుసటి రోజే (జూన్ 1న) ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ మెమో దాఖలు చేయడం వెనుక ఎవరి ఒత్తిడి ఉందో తేలాలన్నారు. రూ.100 కోట్ల దోపిడీకి బదులుగా నిందితుడు రూ.14.5 కోట్ల ఆస్తులను టీటీడీకి ‘దానం’ చేసినట్లు చూపించి కేసును నీరుగార్చారని ఆరోపించారు.

# బొలియోరో తిరగబడి ఇద్దరు వ్యక్తుల దుర్మరణం ఎం.ఎల్.ఏ పరామర్శ





**బిట్రగుంట(శుభోదయం న్యూస్):**

కావలినియోజకవర్గంపరిదిలోని అల్లూరు మండలం సింగపేట వద్దసోమవారం భవన నిర్మాణ కార్మికులతో వెళుతున్న బొలియోరో వాహనం ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కావలి మండలం బట్లదిన్నెకు చెందిన భవన నిర్మాణ కార్మికులు అల్లూరు మండలం గోగులపల్లి లో ఒక ఇంటికి స్లాబ్ వేసేందుకు బొలియో రోలో వెళుతుండగా సింగపేట వద్ద వాహనం ఎక్స్ వీల్ విరిగి వాహనం తిరగబడింది దాంతో ఉప్పాల సీనయ్య( 54 )బోట్ల ప్రసాద్ (53 )అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన లిచ్చారు. పె ై కార్యక్రమంలో ఆయనవెంట యం.పి.డి.ఒ రజినీకాంత్, అల్లూరు ఎస్.ఐ వైద్యులు పార్టీ నాయకులుతదితరులువున్నారు.

# 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**త్రిపురాంతకం మండల, రిపోర్టర్- గుత్తా మూర్తెయ్య (శుభోదయం న్యూస్):**

త్రిపురాంతకం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అద్వర్యంలో సంఘ భవనం నందు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా మార్కాపురం డివిజినల్ కో-పరేటి వ్ అధికారి పి రాజశేఖర్ పాల్గొన్నారు.మొదట సహకార జెండాను ఆవిష్కరించారు. సహకార సంఘం ప్రతిజ్ఞను సంఘ త్రీ సభ్య కమిటీ సభ్యులతో సంఘ సభ్యులతో సంఘ సిబ్బందితో ప్రతిజ్ఞ ను చేయించారు. రాజశేఖర్ మాట్లాడుతూ వారోత్సవాలు భాగంగా ప్రధాన అంశం అయిన " భారత సహకార సంస్థలకు పర్యావరణ వ్యవస్తికృత ప్రణాళికతో కూడిన జాతీయ సహకార విధానం" గురించి మాట్లాడారు కో -పరేటి వ్ సొసైటీ యొక్క



ఆవిర్భావం ప్రాముఖ్యత సొసైటీ సూత్రాలు చట్టాలను సంఘంను అభివృద్ధి పరుచుకోవాలని వివరించారు అలాగే సహకార వారోత్సవాలు ఎందుకు జరుపుకుంటమో కూడా తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కాపురం మరియు గిద్దలూరూ సబ్ డివిజినల్ కో ఆపరేటివ్ అధికారులు దేవండ్ల బాలయ్య, గోళ్ళ వీర ప్రసాద్ సంఘ పర్సన్స్ అయిన బైలడుగు నాగరాజు పొట్ల అచ్చయ్య గారు



పిడిసిసి బ్యాంక్ మేనేజర్ నందికనుమ కోటేశ్వరరావు సూపర్ వైజర్ రవితేజ సంఘముఖ్య కార్యనిర్వహణాధికారి గుత్తా పేరయ్య మరియు సంఘ సిబ్బంది మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విశాఖ సమ్మిట్ ఘనవిజయం





**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):**

కర్నూల్ విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా పూర్తయ్యిన సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ముందడుగు, దూరదృష్టి, సాంకేతికత ఆధారిత పథకాలు గ్లోబల్ వేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టతను మరోసారి నిలబెట్టాయని పేర్కొన్నారు.ఎంఎల్ఏ దస్తగిరి మాట్లాడుతూ విశాఖ సమ్మిట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు రాబట్టడానికి పెద్ద అవకాశాలు ఏర్పడ్డాయని,పరిశ్రమలు, ఇన్నోవేషన్, ఐటీ, తయారీ రంగాలపై పెట్టుబడిదారులు చూపుతున్న ఆసక్తి రాష్ట్ర భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తుందని, ఈ సమ్మిట్ విజయాన్ని సీఎం చంద్రబాబు కార్యాచరణకు నిదర్శనంగా ప్రపంచం మరోసారి గుర్తించిందని అన్నారు. దాదాపు ఈ సి ఐ ఐ సదస్సులో 3 రోజుల్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులకు సుమారు 16 లక్షల ఉద్యగాల కల్పనే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగిందని వచ్చే 3.5 ఏళ్లలో కార్యరూపం దాల్చే లా ప్రణాళికలు సీఎం ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు..ఈ సదస్సుల్లో 640 మంది అంతర్జాతీయ ప్రతినిధులు ,4975 పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించకపోతే తలెత్తే దుష్ఫలితాలను వైసిపి హయంలో చూశామన్నారు.గత ప్రభుత్వ విధానాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల కోసం ఎస్క్రో అకౌంట్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టారన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండును ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ధటిస్తున్నారని తెలియజేశారు. పరిశ్రమలకోసం ల్యాండ్ పర్మిషన్ అన్నింటికోసం మంత్రుల ఆధ్వర్యంలో కమిటీ సీఎం చంద్రబాబు వేశారన్నారు. 20 లక్షల ఉద్యగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రిచంద్రబాబు ముందుకెళ్తున్నారు అని తెలియజేశారు. అలాగే, ఈ పెట్టుబడుల ప్రభావం కోడుమూరు నియోజకవర్గం సహా మొత్తం రాయలసీమలో ఉద్యోగావకాశాలు పెరగడానికి దోహదం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతామని, ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామస్థాయికి చేరేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాగే భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర అభివృధి నీ ముందుకు తీసుకెళ్తూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉమాపతి నాయుడు, కె.వి సుబ్బారెడ్డి నాగేశ్వర యాదవ్ నంద్యాల నాగేంద్ర, పోతు రాజు రవి కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన డిగ్రీ పరీక్షలు

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):**

పామూరు పట్టణంలోని వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల మరియు ఒమేగా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న రెండవ సంవత్సరం మూడవ సంవత్సరం సెమిస్టర్ డిగ్రీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం జరిగిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,హెల్త్ అండ్ హైజిన్ పరీక్షలకు మొత్తం 176 మందికి గాను 150 మంది హాజరైనట్లు 26 మంది గైర్హాజరు అయినట్లు కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ మూర్తి మహాలక్ష్మయ్య గారు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి గారు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ఒమేగా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మూడో సంవత్సరం ఐదవ



సెమిస్టర్ పరీక్షలు ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి ఈ పరీక్షలకు మొత్తం 175 మందికి 152 మంది హాజరైనట్లు 23 మంది గైరహాజరు అయినట్లు కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ నామా రవిచంద్ర గారు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి గారు తెలిపారు.

## సిద్దలకోనలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):**





సైదాపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దలకోనలో కార్తీక మాసంలోని నాలుగవ మరియు ఆఖరి కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు కార్తీక దీపారాధన చేయుటకు తండోపతండాలుగా రావడంతో సిద్దలకోన భక్తులతో నిండి కోలాహలంగా మారింది. భక్తులు నెయ్యితోను మరియు నూనెతోను అఖండ దివ్య జ్యోతులను వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించి భక్తిని చాటు కున్నారు. ఈ దీపోత్సవం పూజా కార్యక్రమంలో సైదాపురం ఎమ్మార్వో సుభద్ర నెయ్యి దీపాన్ని వెలిగించి శివారాధన చేసిన అనంతరం ప్రసిద్ధులైన నవకోటి సిద్దేశ్వరులను నవనాధుని సిద్దేశ్వరులను వారి శిష్యులైన సారంగదరుడుని దర్శించుకొని పూజలు నిర్వహించినారు. ఈ పూజా కార్యక్రమంలో ఆమెతో పాటు రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):**



జంగారెడ్డిగూడెం పట్టణంలో వైద్యస్థముగా ఉన్న విజయ దుర్గమ్మ వారి వీధిలో కొలువై ఉన్న శ్రీ పంచభూత మరకత లింగేశ్వర సహిత శ్రీ చక్ర సమన్విత శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయం నందు ది.17/11/2025 న కార్తీక 4 వ సోమవారంనాడు వేకువ జామున 04 గంటలకు 1. పుట్ట మన్నుతోను పంచామృతములతోనూ చేసిన పార్థివ శివలింగమునకు వివిధ రకముల పండ్ల రసములతోనూ విభూది. మధుపర్కముతోను పంచామృతములతోనూ. బిల్వ దలములతోనూ. ఏకవార రుద్ర అభిషేకములు నిర్వహించబడును.అనంతరం 2. పార్థివ శివలింగమునకు మహా కుంభాభిషేకం (అన్నాభిషేకం) నిర్వహించబడును. ది. 18 నవంబర్ 2025 మంగళవారం నాడు మాస శివరాత్రి పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శివపార్వతులకు పల్లకి సేవ అనంతరం కళ్యాణం. 8. గంటలకు లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించబడును.ఈ కార్యక్రమములు నందు పాల్గొనదలసిన భక్తులు ముందుగా ఆలయ కమిటీ వారిని సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలియపరచడమైనది. యావన్మంది భక్తులు ఈ కార్యక్రమములను తిలకించి శివపార్వతులను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా ఆలయ కమిటీ తెలియజేశారు.

# సిపిఐ ఎంఎల్ లెబరేషన్ జిల్లా కార్యదర్శి సమక్షంలో భారీ ర్యాలీ

**రిపోర్టర్ చంద్రశేఖర్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలో సిపిఐ ఎంఎల్ లెబరేషన్ జిల్లా కార్యదర్శి డి పుల్లారావు సమక్షంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రెండు అసెంబ్లీ సీట్లను కైవసం చేసుకోవడం జరిగిందని సిపిఐ ఎంఎల్ లిబరే షన్ ఏలూరు జిల్లా కార్యదర్శి డి పుల్లారావు తెలిపారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ ఎన్ డి ఏ కూటమి ,ఎన్నికల కమిషన్ అనేక అక్రమాలకు పాల్పడిందని పుల్లారావుఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలను ప్రలోభ పెట్టడానికి మహిళా సంరక్ష యోజన పేరుతో ఒక్కో మహిళ ఖాతాకు పది వేలు చొప్పున మూడు కోట్ల జనాభా కి 30 వేల కోట్లు జమ చేయడాన్ని ఎన్నికల సంఘం నిరోధించక పోవడం బాధ్య తా రాహిత్యం కాదా అని పుల్లారావు ప్రశ్నిం చారు. 65 లక్షల ఓట్లను సర్ పేరుతో అక్రమం గా తొలగించిన చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వామపక్ష శక్తులు తీవ్రంగా వ్యతిరేకించాయని,సుప్రీంకోర్టు సైతం తొలగించిన వారి పేర్లు కారణాలు బహిర్గతం చేయాలని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏపీలో కేంద్ర నోటిఫి కేషన్ రాకముందే సర్ ప్రక్రియకుసిద్ధంకావటాన్ని నిరసించాలని పిలుపునిచ్చారు.ఓటుహక్కు కాపాడుకోవడానికి కొత్త ఓటర్లుగా నమోదు కావటానికి ప్రజలు సం సిద్ధులు కావాలన్నారు. రాష్ట్రంలో బిజెపి కి వ్యతిరేకంగా తృతీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలని, అధికార పక్షం ప్రతిపక్షం బిజెపి భజన చేస్తున్నాయని పుల్లారావు విమర్శించారు. రాయలసీమ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వకుండా మోసం చేసిన బిజెపిని నిలదీసేందుకే కడపలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహా సభలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సబ్యులు పి కళావతి,డి పూజిత, బి సీతామ హలక్ష్మిభూతం మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోయళ్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ





**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):**

పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం సి ఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు, సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, ధర్మపత్ని శ్రీమతి స్వర్గీయ సావిత్రి, కుమారులు వెంకట సాయి విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట శివ సాయి కుమార్ రెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి అక్కయ్య మహాలక్ష్మమ్మ లు అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, వెంకటేశ్వర స్వాములకు, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోయిళ్ళ నారాయణరెడ్డి కి స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామి రెడ్డి, చైర్మన్లు గుత్తి వెంకట రాజ, కావిటి వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17వ తేదీ బోయిళ్ళ నారాయణరెడ్డి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా నరసింహులు, వరి కూటి నరసింహస్వామి, తోట రవి, నీరు కట్టు నాయబ్ రసూల్, కంబాల రోశయ్య స్వామి, ఓగూరి నరసింహారావు, మాల ధారణ స్వాములందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు వసతి గృహాలలో పిల్లలు తాగే నీరు పరీశీలించాలని కలెక్టర్ అదేశాలు

**ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):**




యర్రగొండపాలెం నియోజక వర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు తాగుతున్న తాగునీరులో ఫ్లోరైడ్ శాతం పరీశీలించాలని ఆయా పాఠశాలలకు కలెక్టరు అదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది యర్రగొండపాలెం నియోజక వర్గంలోని ఐదుమండాలాలలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రభుత్వ వసతి గృహలలో పిల్లలు తాగుతున్న తాగునీరును ఫ్లోరైడ్ టెస్ట్ చెయించాలని పాఠశాలలకు కలెక్టర్ అదేశాలు అందినట్లు తెలుస్తుంది దాంతో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాఠశాలలకు సంబందించిన సిబ్బంది తమ పాఠశాలలో పిల్లలు తాగుతున్న తాగునీరును లీటర్ బాటిళ్ళల్లో శాంపిల్స్ పట్టి యర్రగొండపాలెం పట్టణంలోని అర్ డబ్ల్యూఎస్ ఇంటర్నల్ వాటర్ క్వాలిటి మానిటరింగ్ ల్యాబరేటరి కి తరలిస్తున్నారు నియోజక వర్గంలోని పాఠశాలల శాంపిల్ నీటి బాటిళ్ళతో ఇంటర్నల్ వాటర్ క్వలీటీ మానిటరింగ్ ల్యాబరేటరి నిండుకుంది పాఠశాలల సిబ్బంది తమ పాఠశాలలోని నీటిలో ఫ్లోరైడ్ సమస్య రిపోర్టుకోసం ల్యాబ్ చుట్టు తిరుగుతున్నారు పాఠశాలలు వదిలి పిల్లల సమస్యలను ఏనాడు పట్టించుకొని వసతి గృహసిబ్బంది కలెక్టర్ అదేశాలను తుచతప్పకుండ పాటించాలి గనుక తమపాఠశాలలోని నీటిని పరిక్షించుకునేందుకు క్యూకడుతున్నారు యర్రగొండపాలెం నియోజక వర్గంలో ఫ్లోరైడ్ సమస్య లేని గ్రామం లేదనేది ప్రభుత్వం లెక్కలలోనే ఉంది ల్యాబ్ లో పరీక్షించిన నీటి రిపోర్టు కలెక్టరుకు చెరిన తరువాత పిల్లల భవిషత్తు ద్రృష్ట్య ఫ్లోరైడ్ సమస్యను నివారించేందుకు కలెక్టర్ చర్యలు గైకొంటారని తెలుస్తుంది అక్కడి ల్యాబులో విధులు నిర్వహిస్తున్న నలుగురు సిబ్బంది అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది అయితే ఆ నలుగురికి ఆరునెలలుగా జీతాలు అందని పరిస్దితి అయితే ఉంది

# చెంచు గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



**దోటాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):**




ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చెంచు గిరిజనులకు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి కొమరం భీం గౌరవ అధ్యక్షుడు ఆశీర్వాదం. కోరడమైనదికొమరం భీం ఆదివాసిచెంచు గిరిజన సంక్షేమ సంఘంగౌరవాధ్యక్షులుఆశీర్వాదం. చెంచు గిరిజన గుడాలనుప్రధానంగా. ప్రకాశం జిల్లా దోర్నాల మండల పరిధిలో చినారుట్ల. పెదారుట్ల. నక్కంటిఇష్టకామేశ్వరి. చెరువు గూడెం. లో నివాసమున్న చెంచులు వారు ఉపాధి లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందరికీ మేకలు గొర్రెలు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు. ఐటీడీఏ పీవో నుండిఆర్థిక సహాయం అందించాలని. చాలామంది చెంచులు చింతల నుండి తుమ్మల బైలు, చినారుట్ల, శ్రీశైలం ,దోర్నాల రహదారిపక్కన ఉసిరికాయలు అమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారని. వారికి ప్రభుత్వంఆర్థిక సాయం అందిస్తేవారు అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని ఇష్టకామేశ్వరిదేవాలయం దగ్గర కొంతమంది దొబ్బుడు బండ్ల మీదచిన్నచిన్న వ్యాపారాలు చేస్తున్నారని. వారికి గాని ఆర్థిక సాయం అభివృద్ధి అవుతారని చెంచులు అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని. అదేవిధంగా ఇష్టకామేశ్వరి గుడి దగ్గర 35 కుటుంబాలు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నారు. భారీ వర్షాలు పడ్డప్పుడు వారు అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని అడవి హక్కుల కమిటీ కింద అడవి హక్కుల చట్టం నిబంధన ప్రకారం కొంత స్థలాన్ని ఫారెస్ట్ నుండి కొంత స్థలాన్ని కేటాయించారని మరియు హక్కుల నిబంధనల ప్రకారం వాళ్లకు పట్టాలు ఇంటికి సంబంధించి అయితే వారికి అడవి హక్కుల నిబంధనల ప్రకారం చెంచులు నివాసముంటున్న స్థలం 2005కు ముందు అక్కడ నివాసముంటే నిర్మాణం చేపట్టొచ్చని నిబంధనలు చెబుతున్నప్పటికీ. ఫారెస్ట్ అధికారులుఅందుకు విరుద్ధంగా ఉన్నారని. శ్రీశైలం ఐటీడీఏ పీవో స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కొమరం భీమ్ గిరిజన సంక్షేమ సంఘం డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో ఇష్టకామేశ్వరి ఐ టీ డీ ప్రెసిడెంట్ చెవుల చిన్నోడు చెరువు గూడెం ఐ టీ డీ ఏ ప్రెసిడెంట్ కుడుముల గురవయ్య. చెవుల మల్లికార్జున. వీరయ్య. తదితరులు పాల్గొన్నారు

# సదరన్ స్లాట్ బుకింగ్ సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి

**దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):**

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం సదరన్ స్లాట్ బుకింగ్ లోని సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వికలాంగులకు మెడికల్ సర్టిఫికెట్ ధ్రువీకరించే సదరన్ క్యాంపు నవంబర్ 14 నుంచి ప్రారంభిస్తున్నట్లుగా, అర్హులైన వికలాంగులు సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 14 తేదీ నుంచి అవకాశం కల్పించింది. కానీ మార్కాపురం డివిజన్లోని ఏ ఒక్క సచివాలయంలో కూడా సర్వర్ పనిచేయని కారణంగా సదరన్ క్యాంప్లో వికలాంగులకు స్లాట్ బుకింగ్ కావడం లేదని వెంటనే సదరన్ క్యాంపు స్లాట్ బుకింగ్ లో ఏర్పడినటువంటి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, వికలాంగులకు అసౌకర్యంగా ఉన్న స్లాట్ బుకింగ్ ను వెంటనే బుక్ చేయాలని కోరుతూ ఈరోజు పెద్ద దోర్నాల మండల తాసిల్దార్ అశోక్ రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేరుకు మాత్రమే సదరన్ క్యాంప్ ప్రారంభించిందని కానీ సర్వర్ ఏ ఒక్క మండలంలో కూడా పనిచేయడం లేదని, ఫలితంగా వికలాంగులు స్లాట్ బుకింగ్ కొరకు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారే కానీ ఇప్పటికీ ఒక్క మండలంలో కూడా ఒక్క స్లాట్ కూడా బుక్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్లాట్ బుకింగ్ లో సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించి, వికలాంగులకు సదరన్ క్యాంపు ద్వారా మెడికల్ సర్టిఫికెట్ అందజేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో



పెద్దోర్నాల మండల రైతు సంఘం కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పెద్ద దోర్నాల సిఐటియు నాయకులు పానుగంటి పిచ్చయ్య అర్జీ అందజేసిన వారిలో ఉన్నారులి

## గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సోమిరెడ్డి పల్లె సహకార సంఘం అధ్యక్షులు వెల్లటూరు సాంబశివరెడ్డి

**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):**



మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రామచంద్రారెడ్డి దృష్టికి కొన్ని సమస్యలను తీసుకెళ్లారు. మండలంలోని గ్రామాలలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించాలని, త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గౌరవ ఎమ్మెల్యే శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ కృషి పట్టుదలతో ఉన్నారని అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఆయన వెంట సింగిల్ వింటూ డైరెక్టర్ చెవుల వెంకటేష్ ఉన్నారు...

## మరుగుదొడ్లు డ్రైనేజ్ పైప్ లైన్ పగిలి పారుతున్న మురికి నీరు పట్టించుకోని అధికారులు

**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):**



పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం లోని వీర గురుడు సదనం లోని మరుగు దొడ్ల డ్రైనేజీ నిండి ఐదు రోడ్ల కూడలిలోకి కంపు కొడుతూ నీరు ప్రవహిస్తున్న పట్టించుకోని మఠం యాజమాన్యం.ఈ సమస్య ఈ మధ్యకాలంలో చాలాసార్లు వస్తున్నప్పటికీ దానికి శాశ్వత పరిష్కారం చూపకపోవడం బాధాకరం.ప్రతి భక్తుడు,ప్రతి గ్రామస్తుడు ఆ బాత్రూంల మురికి నీటి నుంచి దాటుకొని రావలసి,పోవలసి వస్తుంది.బాత్రూం లో నుంచి వచ్చే నీరు కంపు కొడుతూ ఉండడంతో చుట్టుపక్కల అంగళ్ళ యజమానులు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి కళాశాల డీన్ డాక్టర్ వీరన్న గౌడ్

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అన్నారు.సోమవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 లో భాగంగా మూడవరోజు పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవరణంలో మరియు శీలంవారిపల్లి గ్రామంలో రోడ్లను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలోని ప్రజలకు సూచించారు.

## కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**




అత్యంత పవిత్రమైన మాసంగా భావించే మాసం కార్తీక మాసం సందర్భంగా పామూరు లో వెలసి ఉన్న శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం చివరి కార్తీక సోమవారం ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహిస్తారు. తదుపరి వేద పండితుల చేత ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు.

# గడ్డమణుగు కాంప్లెక్స్ లో 'ఆశ టీ టైం' స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి





**జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):**

జీలుగుమిల్లి మండల కేంద్రంలో గడ్డమణుగు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆశ టీ టైం" స్టాల్‌ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "స్వయం ఉపాధిని లక్ష్యంగా పెట్టుకుని యువత ఇలాంటి చిన్న వ్యాపారాలు ప్రారంభించడం ఎంతో ప్రశంసనీయమని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలు పెంపొందించడంలో ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలని, చిన్న, చిన్న వ్యాపారాలు పెద్ద ఆశయాలకు దారితీస్తాయి" అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సొసైటీ చైర్మన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ, బిజెపి సీనియర్ నాయకురాలు బోరగం వెంకటలక్ష్మి, నాయకులు చాట్రాతి ప్రసాద్ కొండపల్లి ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, రాధాకృష్ణ రాజు కూటమి నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ముడిచేర్ల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం ముడిచెర్ల గ్రామంలో, ఈరోజు కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చింతలపూడి నియోజకవర్గం, లింగపాలెం మండలం, ముడిచెర్ల గ్రామం లో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతారావు మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముసునూరి వెంకటేశ్వర రావు సర్పంచ్ రావి కొండయ్య-రమాదేవి ఎంపీటీసీ ముల్లంగి ప్రభాకర రెడ్డి ఉప సర్పంచ్ ముల్లంగి సంజీవ రెడ్డి రంగాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ ముల్లంగి అబ్బాయి రెడ్డి గ్రామ పార్టీ నాయకులు బాల చిట్టిబాబు గ గుల్లపూడి ప్రసాద్ , బొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్సా రత్తయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల అవశ్యకత, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు తదితర కీలక అంశాలపై ప్రజలకు వివరించి వారి వద్ద నుండి సంతకాల సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు మరియు సామాన్య యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ మద్దతును తెలియజేశారు.

## సంక్షేమ పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా కలెక్టర్ సెల్వి ని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జివరపు రవి ప్రకాష్ మరియు ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ ఏలూరు జిల్లా కార్యదర్శి ముత్యాల ఝాన్సీ రాణి కలిసినారు అనంతరం రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టే చర్మకారులకు, వృద్ధులకు, వితాంతులకు, దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక జీవన ప్రమాణాలను కాపాడాలని అందుకు సంక్షేమ పెన్షన్ విడుదలకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది

## చింతలపూడిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు.

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా చింతలపూడి లో ఏలూరు రవాణా శాఖ అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. రవాణా శాఖ అధికారి కె.సురేష్ కుమార్, స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్లో ద్విచక్ర వాహనాలు తనిఖీ చేసి ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్, సి బుక్, హెల్మెట్ కలిగి ఉండాలని మరియు ఫోర్ వీలర్ డ్రైవ్ చేసే వాహనదారులు వాహనానికి సంబంధించిన రికార్డును తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు . మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని బ్రేక్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ అన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాచరచన పోటీలు

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా చింతలపూడిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం చింతలపూడి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు కమిటీ చైర్మన్ గా తనగాల. అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ చైర్మన్ అనిల్ మాట్లాడుతూ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభ వెలికి తీసేందుకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్.వర్మ పాల్గొన్నారు.

# ఏలూరుకు పరిశ్రమల రాకతో జిల్లాలో అభివృద్ధికై పరుగులు

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):**



పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలే లక్ష్యం.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశాఖ సి ఐ ఐ సదస్సు సూపర్ హిట్.? చంద్రబాబు గారిపై నమ్మకంతో వస్తున్న పారిశ్రామికవేత్తలు. ?13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డు. భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు. ఏలూరు, రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పేరే ఒక బ్రాండ్ అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు లతో కలిసి మీడియాతో మాట్లాడిన ఎంపీ.కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకం, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ కృషితోనే విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సులో 13.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు కుదిరాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు దేశంలోనే మెరుగైన గమ్య స్థానాల్లో ఒకటిగా ఏపీ నిలబడుతోందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్ల హైదరాబాద్ ఏవిధంగా అభివృద్ధి చెందిందో అందరం చూశామని, అదేవిధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సంక్షేమ కార్యక్రమాలతో పాటు పరిశ్రమలు తీసుకువస్తేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ?కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం 18 నెలల కాలంలో మొత్తంగా 23 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదని, రిలయన్స్, మిట్టల్, గూగుల్, బ్రూక్ ఫీల్డ్ వంటి ఎన్నో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు ఈరోజు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. దేశానికి గ్రోత్ ఇంజన్ గా ఏపీ నిలవబోతోందన్నారు ఏలూరు ఎంపీ. అలాగే ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే ఐదు పరిశ్రమలకు శంకుస్థాపన జరగ్గా, రాబోవు రోజుల్లో మరో నాలుగు పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే తాను పరిశ్రమలు, ఉపాధిపై దృష్టి పెట్టానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. విశాఖ భాగస్వామ్య సదస్సులో వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యుత్తు, విమానయాన, ఇతర రంగాల్లో దాదాపు 13.25 లక్షల కోట్ల పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటి వల్ల 14 లక్షల పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వటానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇదే వేగం కొనసాగితే అతికొద్ది కాలంలోనే దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందనటంలో సందేహం లేదు. ఉద్యోగాల కోసం మన యువత ఇతర దేశాలకు వెళ్ళటం కాదని, ఇతర దేశాల నుంచి ఏపీకి ఉద్యోగాల కోసం వచ్చే పరిస్థితి వస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఎం ఓ యు కుదిరిన దాఖలాలుగానీ, ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలుగానీ లేవన్నారు. మంత్రి నారా లోకేష్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా మార్చారని, వేగంగా పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం, రియల్ టైం అనుమతులు, ప్రోత్సాహకాలతో ఇన్వెస్టర్లకు భరోసా ఇస్తుండటంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. రాష్ట్రంతో పాటు, ఏలూరు జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## చెప్టా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన షంషూర్

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):**



కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని స్థానిక న్యూ వాటర్ ట్యాంక్ మూడవ లైన్ లో వాహనాలు వెళ్లడానికి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్న రోడ్డుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో చెప్ట నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షంషూర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షంషూర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మన ప్రియతమ శాసనసభ్యులు డేరింగ్ అండ్ డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా రహమతుల్లా, బూత్ ఇంచార్జ్ సలాం షేక్ ఖాజా మొహిద్దిన్, హాస్పిటల్ డైరెక్టర్ మొబీనా మౌలాలి, జనసేన పార్టీ నాయకులు యలమందల రహీముల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, కందురోల్లపల్లి జిలాని, పఠాన్ ఖాజావలి, దిల్ దార్, షేకీబ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

**ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం క్రిసలీస్ ఇంటర్నేషనల్ స్కూల్ లొ మండలం లోనే తొలిసారి గా స్టేట్ మీట్ ఏర్పాటు చేసిన 69 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 ఇంటర్ డిస్ట్రిక్ట్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని విజేతలైన వారికీ బహుమతి ప్రధానోత్సవ వేడుకలో ముఖ్య అతిధిగా శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లొ ముందుగా స్థానిక నాయకులు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసారు, శాసన సభ్యుల మాట్లాడుతూ. నా సొంత గ్రామం లొ జరుగుతున్న నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ వేడుక కు ఆహ్వానించిన పాఠశాల డైరెక్టర్స్ తాడేపల్లి రాజా క్రాంతి కుమార్, బట్టు విజయ్ మరియు గంధం సాంబశివరావు కి నా కృతజ్ఞతలు, విద్యార్థులెప్పుడు కూడా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి అలాగే 13 జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చిన విద్యార్థులందరికి రక్షణ తో కూడిన వసతి కల్పించిన యాజమాన్యం ను ప్రశంసిస్తున్నాను, ఈ గెలుపోటములు ఎప్పుడు సహజం, ఓటమి ఎప్పుడు కూడా మనకు గెలుపు ను ఎలా సాదించుకోవాలో నేర్పిస్తుంది, ఆడి ఓడినవారు మళ్ళీ ట్రై చేయండి, గెలుపొందిన వారు ఇంకా నెక్స్ట్ లెవెల్ కి వెళ్లాలని శుభాకాంక్షలు తెలియజేసారు, క్రీడాకారులను ఇంతగా తీర్చిదిద్దిన కోచ్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని తెలియజేసి,ఆ తరువాత గెలుపొంది న విజేతలకు మెడల్స్, షిల్డ్స్ బహుకరించారు, స్కూల్ డైరెక్టర్స్ శాసన శాసన సభ్యుల వారిని ఘనంగా సన్మానించారు, అటుపై విచ్చేసిన అతిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలొ కూటమి నాయకులు కార్యకర్తలు యువత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల బస్సులపై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లె ప్రభాకర్ డిమాండ్





**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):**

రాష్ట్రంలోని ప్రయివేటు ట్రావెల్స్ మరియు ప్రయివేటు విద్యాసంస్థలు ఎటువంటి ఆర్.టి.ఎ నిబంధనల్ని పాటించకుండా విద్యార్థుల, ప్రయాణికుల ప్రాణాలతో చేగటం ఆడుతున్నాయి అని అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నిబంధలను పాటించకుండా బస్సులను తిప్పుతున్న యాజామాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యువజన సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం బద్వేలు ఆర్డిఓ గారికి మరియు యంవిఐ గారికి వినతిపత్రమ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భముగా ప్రభాకర్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో రవాణా శాఖ మామూళ్ల మత్తులో జోగుతూ, నిద్ర అవస్థలో ఉన్నదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ఆర్.టి.ఎ నిబంధలనలను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వారి దందాను కొనసాగిస్తున్నారని, ముఖ్యంగా ప్రయివేటు విద్యాసంస్థలు కనీస ఫిట్ నెస్ లేని బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి, కనీస అనుభవం లేని డ్రైవర్లతో వాహనాలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే ఆర్.టి.ఎ అధికారులు నిమ్మకునీరెత్తి నట్టు వ్యవహరిస్తూ విద్యారుల భద్రతను ప్రశ్నర్థకంగా మారుస్తున్నారని, అదేవిధముగా ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పార్సిల్ కొరియర్ సర్వీసులను నిర్వహిస్తూ వారి బస్సులలో ఏమి రవాణా చేస్తున్నారో కూడా తెలియని విధముగా నిర్వహణ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వ అధికారులు హడావిడిగా మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి నామమాత్రపు కేసులవంటి కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ప్రయివేటు ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులను సీజ్ చేసి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో యువజన సమాఖ్య నాయకులు మునిరత్నం, సుజన్ కుమార్ ముత్యాల రమణయ్య తదితరులు పాల్గున్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు

**సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):**





వ్యవసాయం దేశానికి వెన్నెముక లాంటిదని రైతులకు న్యాయం చేస్తానని సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రాంగణంలో కార్తీక సోమవారం సింగిల్ విండో అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో ఉండి వారికి సహాయ కార్యక్రమాలు అందజేస్తారని వ్యవసాయం మన దేశానికి వెన్నుముక లాంటిదని, రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తా అని రైతులకు కొత్త రుణాల కోసం తన వంతు కృషి చేస్తానని రైతుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాలు, విత్తనాలు ఎరువులు, సమయానికి అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని రైతులకు ఏ సమస్యలు వచ్చినా ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని తెలిపారు అనంతరం సింగల్ విండో డైరెక్టర్లుగా, బాలిరెడ్డి, సాంబశివరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ సీఈవో సుకుమార్, కో-ఆపరేటివ్ సబ్ డివిజన్ అధికారి శ్రీధర్, మేనేజర్, నవీన్ కుమార్, టిడిపి నేతలు, మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాస నాయుడు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మాజీ వ్యవసాయ,మార్కెట్ చైర్మన్లు, మల్లు సంజీవరెడ్డి, సయ్యద్, జవహర్ భాష మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి టిడిపి మాజీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్, శంకర్ రెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి, నాగ మునిరెడ్డి, వెలుగు పల్లి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, పార్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో భారతీయులు మృతి చెందడం చాలా బాధాకరం.

**సిద్ధవటం వైసిపి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి**

**సిద్ధవటం(శుభోదయం న్యూస్):**



రోడ్డు ప్రమాదంలో సౌదీ అరేబియా దేశంలోని మదీనా సమీపంలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో మన భారతీయులు 42 మంది మృతి చెందడం చాలా బాధాకరమని వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోటపాటి పెంచలయ్య అన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం గాంధీ నగర్ లో తన నివాసంలో సోమవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చెందిన ముస్లిం యాత్రికులు సౌదీ అరేబియా దేశంలో మదీనా సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 42 మంది భారతీయులు మృతి పట్ల వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు

## ఎంపీడీవోకు ఘన సన్మానం

**నల్లచెరువు మండలం, రిపోర్టర్ - మాలిక్ బాషా(శుభోదయం న్యూస్):**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ రెడ్డిని సర్పంచ్ పంచరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేష్, కదిరి డిపో ఆర్టీసీ సూపర్వైజర్ ఉత్తన్న సోమవారం పూలమాలలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల హక్కులకై మజ్దూర్ యూనియన్ పోరుబాట







**బిట్రగుంట(శుభోదయం న్యూస్):**

ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ పిలుపుమేరకు రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట శాఖ చైర్మన్ మద్దిబోయిన వెంకటశేఖర్ ఆధ్వర్యంలోసోమవారం రైల్వే క్రూలాబీయింగ్ రన్నింగ్ స్టాఫ్ వారి హక్కుల సాధనకై పోరుబాటపట్టారు. కేఎంఏ మీద ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయాలని, వారాంతపు విశ్రాంతి 46 గంటలు ఇవ్వాలని, పెండింగ్ డిఏలు చెల్లించాలని తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రైల్వే ఉన్నతాధికారులకు సమర్పించారు. పై కార్యక్రమంలో రైల్వే కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు విఎస్ బాబు, ఆఫీస్ బేరర్స్ బాబు, నరసయ్య, నవీన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బోగోలులో అర్హత కలిగిన ప్రతి రైతుకు యూరియా పంపిణీ

**బిట్రగుంట(శుభోదయం న్యూస్):**



బోగోలు మేజర్ పంచాయతీలోని 1,3 సచివాలయాల పరిధిలోని రైతులకు సోమవారం నాగులవరం సహకార వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు యూరియా పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులకు ప్రభుత్వం నుంచి అందించవలసిన అన్ని రాయితీలతో కూడిన సహాయ సహకారాలు సకాలంలో కావలి శాసన సభ్యుడు కావ్య క్రిష్ణా రెడ్డి సహకారంతో అందించడం జరుగుతుందన్నారు. సోమవారం బోగోలు ఒకటవ సచివాలయానికి వచ్చిన 18 మెట్రిక్ టన్నుల యూరియాలో ఆరుగురు రైతులకు, మూడవ సచివాలయానికి వచ్చిన 18 మెట్రిక్ టన్నుల యూరియాలో నుండి 26 మందికి యూరియా సరఫరా చేసామన్నారు. మండలంలో అర్హత కలిగిన రైతులందరికీ సబ్సిడీపై యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పై కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకుడు గనిపినేని నాగరాజు, పోతల సీనయ్య తదితరులు ఉన్నారు.

## ఏటిగట్టు రోడ్డులో నిర్మించిన నూతన మాల సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు ఏటిగట్టు రోడ్డులో నిర్మించిన మాల సంఘం నూతన భవనానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధా క్రిష్ణయ్య (చంటి) సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ అన్ని రంగాల్లో మాల కులస్తులు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా పనిచేసున్నానని, ఎవరికి ఏ అవసరం వచ్చిన ఎప్పుడైనా తన వద్దకు రావచ్చునన్నారు. అన్ని కులాలు, మతాలు తనకు మద్దతు ఇచ్చి ఎంపీ గా గెలిపించినందుకు అందరికీ అందుబాటులో ఉంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు.

## తొలి సంతకాలు చేసిన సింగల్ విండో డైరెక్టర్లు

**సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):**



రాజంపేట ఇంచార్జి శ్రీ జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో, సింగిల్ విండో సహకార సంఘం బ్యాంకు లిమిటెడ్ నందు కొత్త ప్రెసిడెంట్, డైరెక్టర్ల తొలి సంతకాలు ఘనంగా నిర్వహించబడినాయి.కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ దారపనేని దశరథ రామానాయుడు డైరెక్టర్లుగా లింగాల సాంబశివ రెడ్డి, గజ్జల బాలిరెడ్డి,వీరభద్రుడు సంతకాలు చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, వార్డ్ మెంబర్ ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు, శంకర్, అలాగే బ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా హాజరై నూతనంగా ఎన్నికైన సంఘ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాలకు ఈ కొత్త నిర్వాహక వర్గం మరింత తోడ్పాటు అందిస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## అతి కారి వెంకటయ్యను ఘనంగా సత్కరించిన జనసైనికులు

**సిద్ధవటం(శుభోదయం న్యూస్):**



రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త అతి కారి వెంకటయ్యను సిద్ధవటం జనసేన పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటంలో తన నివాసంలో మైనారిటీ నేత గౌస్ బాషా సోమవారం మాట్లాడుతూ జనసేన పార్టీ సీనియర్ నేత అతి కారి వెంకటయ్యను తాడిపత్రి గ్రామంలోని తన నివాసంలో సోమవారం ఘనంగా సత్కరించి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లామని అన్నారు పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా రాబోయే రోజుల్లో న్యాయం చేస్తామని ఆయన తెలిపినట్లు మైనార్టీ నేజర్ గౌస్ బాషా అన్నారు ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ బాషా మండల మైనార్టీ నేత (బాబి) తదితర ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో 45 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులు అందరికీ పెన్షన్లు

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం నందు గల 30 మంది మాదిగ డప్పు కళాకారులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్ లైన్ ప్రక్రియను ప్రారంభించేలా,45 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులందరికి పెన్షన్లకు అవకాశం కల్పిం చెలా చూడాలి అని రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి కి విన్నవించుకున్నా డప్పు కళాకారులు .మేఘలాదేవి కళాకారులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్ సి మాదిగలకు పూర్తి సహకారాన్ని అందిస్తుంది అని వివరిస్తూ, ప్రభుత్వం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించిన వెంటనే 45 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులందరికి పెన్షన్ను మంజూరు చేసేలా చూస్తా అని కళాకారులకి భరోసా ఇచ్చారు.




## భీమ్లానాయక్ భామతో బాలకృష్ణ స్టెప్పులు..

# అఖండ 2 నుంచి జాజికాయ సాంగ్ ఆన్ ది వే

టాలీవుడ్ హిట్ కాంబినేషన్స్‌లో టాప్‌లో ఉంటారు బాలకృష్ణ బోయపాటి శీను ఈ ఇద్దరి కలయికలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2 తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఎస్ థమన్ అండ్ బాలయ్య టీం మ్యూజికల్ ప్రమోషన్స్ షురూ చేసింది. తాజాగా మేకర్స్ అఖండ 2 సెకండ్ సింగిల్ జాజికాయ జాజికాయను నవంబర్ 18న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్ జరుగనుంది. ఈ పాటలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తామీనన్ బాలకృష్ణతో కలిసి డ్యాన్స్ చేయనుంది. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోయేలా కలర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు సాంగ్ లుక్ పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇక సీక్వెల్‌లో ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు థమన్ షేర్ చేసిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. అఖండ 2ను 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# ఘట్టమనేని వారసుడి ఫస్ట్ సినిమా.. హీరోయిన్‌ను ప్రకటించిన మేకర్స్

ఘట్టమనేని వారసుడు జయకృష్ణ ( ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు)కు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రాషా టాండానీ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ఆర్‌ఎక్స్ 100, మంగళవారం' చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి ఈ ప్రాజెక్ట్ గురించి కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా హీరోయిన్ పోస్టర్‌ను ఆయన షేర్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్‌తో అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్ చిత్రం 'అజాద్'లో ఓ కీలకపాత్రలో నటించి, మెప్పించిన రాషా టాండన్ ఇప్పుడు టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుంది. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎమోషనల్ లవ్ స్టోరీతో అజయ్ భూపతి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జయకృష్ణ, రషా టాండన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలంటే కొంత కాలం ఆగాల్సిందే.




## ఆకట్టుకునేలా 'దండోరా' టీజర్

రీసెంట్ టైంలో తెలంగాణ బ్యాక్ డ్రాప్ స్టోరీతో చాలా సినిమాలు వస్తున్నాయి. అలాంటి మరో మూవీ 'దండోరా'. శివాజీ, బిందుమాధవి, నవదీప్, రవికృష్ణ, నందు తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం.. డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఇప్పటినుంచే ప్రమోషన్ మొదలుపెట్టేశారు. అడివి శేష్ చేతుల మీదుగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. తెలంగాణలోని ఓ పల్లెలో ఒకరు చనిపోతారు. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. గతంలో ఇలానే చావు చుట్టూ జరిగే కథతో 'బలగం' తీశారు. అది ఓవైపు కామెడీగా సాగుతూనే చివరలో ఎమోషనల్ చేసింది. 'దండోరా' మాత్రం సీరియస్ డ్రామాలా అనిపిస్తుంది. అలానే ఇందులో ప్రేమకథ, వేశ్య స్టోరీ, సర్పంచ్ స్టోరీ లాంటి ఉపకథలు కూడా కనిపించాయి.





# ఇక ఊరుకునేది లేదు..

స్టార్ కిడ్ మంచు లక్ష్మి చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ ఇండస్ట్రీకి చెందిన వారందరితో పరిచయాలున్నాయి. ప్రగ్యా జైస్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్ వంటి హీరోయిన్లతో పాటు మరికొందరు ఈమెకు క్లోజ్ ఫ్రెండ్స్ అన్న విషయం తెలిసిందే. నిత్యం వెకేషన్లకు వెళ్తూ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. అవి కాస్త సోషల్ మీడియాలో అతి తక్కువ సమయంలోనే వైరల్ అవుతుంటాయి. కానీ గత కొద్ది కాలంగా ఈ ముగ్గురు ఎవరి లైఫ్‌లో వాళ్లు ఫుల్ బిజీగా ఉండటం వల్ల ట్రిప్పులకు వెళ్లడం లేదు. ఇటీవల ఒకేచోట కనిపించిన దాఖలాలు కూడా లేవు. దీంతో వీరి మధ్య గొడవలు వచ్చినట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా మంచు లక్ష్మి రకుల్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని చెప్పింది. "మా ఇద్దరి జీవితాల్లోనూ చాలా మార్పు వచ్చింది. నేను ముంబైకి మకాం మార్చాను. రకుల్ పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేస్తోంది. మా ఇద్దరి జీవితాల్లో మార్పు సహజం. నాకంటే రకుల్ పూర్తిగా మారిపోయింది. చిన్న ప్లాన్‌ను అయినా తన భర్తకు చెప్తుంది. నేను జాకీని అడిగి చెప్తా అంటుంది. ఎప్పుడూ ఏం అడిగినా పదే పదే ఆమె భర్తకు చెప్పాలని చెప్తుంది. ఇది కొత్తగా పెళ్ళైన వారిలో కనిపించే విషయం కాబట్టి మరో ఏడాది పాటు ఓపికపడతాను. ఆ తర్వాత ఖచ్చితంగా స్ట్రాంగ్‌గానే దండిస్తా. వార్నింగ్ కూడా ఇస్తాను" అని సరదాగా చెప్పింది.



## శివ వైబ్స్ రీక్రియేట్ చేస్తున్న నాగార్జున.. ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి?

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. '1989 నాటి కాలం నుండి 2025 వరకు%ా% అతడి తేజస్సు సున్నితంగా గాలిలా ప్రయాణిస్తుంది అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.